06ATP27_06ATP27.qxd 14-04-2025 PM 10:19 Page 1



## ఘనంగా డా బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

కనగానపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, సిపిఐ నాయకులు.

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి నందు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా కాంగ్రెస్ మండల కన్వీనర్ బిల్లే ముత్యాలు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలగొండ మల్లికార్జున ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారతదేశంలో అమలవుతోందని ఈ రాజ్యాంగం ఏ కులానికి ఏ మతానికి సంబంధించినది కాదని ఈ రాజ్యాంగం భారతదేశంలోని ప్రతి ఒక్కరికి చెందిన హక్కు అని ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కదిరప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

మడకశిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బిజెపి నాయకులు

మడకశిర పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి కిసాన్ మోర్చారాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారత రాజ్యాంగం ఒక్క భారత దేశంలో మాత్రమే ఉందని అలాంటి భారతదేశంలో మనందరం జన్మించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యుడు నాగరాజు, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ కే. ఆర్. వి. గుప్తా, మార్కెట్ కమిటి జిల్లా కన్వీనర్ సుబ్బారాయుడు, కిసాన్ మండల కన్వీనర్ నారాయణప్ప, పట్టణ ఉపాధ్యక్షులు భానుదాస్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ,తిప్పన్న, నారాయణ, నరసింహప్ప దొడ్డయ్య, పెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు

## వాడ, వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

బత్తలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బత్తలపల్లి కూడలిలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలోని పలుచోట్ల, ప్రభుత్వ కార్యాలయాలలో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో మాదిగ దండోరా ధర్మవరం డివిజన్ నాయకులు సాకే లక్ష్మన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేస్తున్న ఎస్సై,దళిత సంఘాల నాయకులు

కూడలిలో ఎస్సై గోవిందు కేక్ కట్ చేశారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నేతలు ఘనంగా నివాళులు అర్పించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహనాయుడు, ఈఓఆర్డి క్రిష్టప్ప, పశువైద్యశాలల్లో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు,తదితరులు ఆయా కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.బత్తలపల్లిలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ గోవిందు పూలమాలలు వేసి నివాళులర్పించారు.బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్,మాజీ కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప,అసెంబ్లీ మాజీ కన్వీనర్ కావేటి మల్లికార్జున తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.టిడిపి కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులు ఉమ్మాల చంద్రశేఖర్,బీదాల నారాయణస్వామి తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతిపౌరుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.నేటికీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నామని అంబేద్కర్ అడుగు జాడలలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా ధర్మవరం డివిజన్ అధ్యక్షులు సాకే లక్ష్మన్న, కుమ్మర వెంకటరమణ, ఈడుగ కాశప్ప,సాకే గోపాల్,ఎరుకల వెంకటనారాయణ,ఎస్సీ కాలనీలో మాల్యవంతం రాంప్రసాద్,అక్కిం ఆదినారాయణ,మాతంగి నరసింహులు,డ్రైవర్ రామంజి,మాతంగి జయరాం,డీలర్ శ్రీకాంత్, వీఆర్ఏ రాజా,అక్కిం మురళి,డీజే కుళ్లాయప్ప,ఎమ్మార్పీ సూరి,అక్కిం మనోహర్,బేల్దారి నాగభూషణ,మాతంగి,అక్కిం శ్రీకాంత్,బిజెపి నాయకులు దంపెట్ల తాతయ్య,యుగంధర్, వడ్డే తిరుపతయ్య,కుమ్మర గుర్రప్ప,వసికేరప్ప, ముసుగు రామచంద్ర,కోళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతి కేంద్రాల్లో ఘనంగా జయంతి వేడుకలు



గ్రామపంచాయతీ కార్యాలయం లో జయంతి వేడుకలు దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు అమరాపురం సర్పంచ్ వాగేష్ ,గ్రామ కార్యదర్శి సుధాకర్ సమక్షంలో అంబేద్కర్ 135 వజయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ అభివృద్ధిపై గ్రామ సభను నిర్వహించారు. వలస గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ జితేంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అమరాపురం ఎస్సీ హాస్టల్ నందు వార్డెన్ మాధవి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను పండుగ వాతావరణం లో నిర్వహించారు. హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ భార్గవ్, ఉమాపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

- ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ మీనుగ లలిత

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో తదితరులు

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిను పురస్కరించుకొని సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన ప్రజాప్రతినిధులు వారి సమస్యలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. అంతకు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, ఎం.రామాంజినేయులు, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసుదేవుడు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి:**

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ ఎం.నరసింహులు, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, ఈవోఆర్డీ సతీష్‌కుమార్, ఏపీవో విమల, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, వడ్డే ఆంజినేయులు, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు

చెన్నేకొత్తపల్లి,ఏప్రిల్, 14(ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

మండల కేంద్రమైన చేనేకొత్తపల్లి యందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండలంలోని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం, ఘనంగా నిర్వహించారు, ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలనేసి పుష్పాంజలి ఘటించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆయన జీవిత ఆశయాలను, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం ప్రముఖులు ప్రసంగించారు, ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కుంటిమద్ది శివమూర్తి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బసంపల్లి అది, సీనియర్ నాయకులు జిలకర ఆంజనేయులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వన్నా నారాయణరెడ్డి, విశ్వాహిందూ పరిసద్ ప్రాంఖడ అధ్యక్షులు గాండల గోవిందరాజులు, మీడియా కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, విస్తరక్ చిట్రా శివయ్య, కార్యకర్తలు వేంకటరామిరెడ్డి, మట్టా నాగిరెడ్డి, రాజగోపాల్, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో అపశృతి

-ర్యాలీలో పాల్గొన్న వ్యక్తి గుండెపోటుతో మృతి

-పెద్దముష్టూరు గ్రామంలో అలుముకున్న విషాదం

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మీనుగ నాగరాజు (ఫైల్‌ఫోటో)



మృతి చెందిన పెద్దముష్టూరు గ్రామానికి మీనుగ నాగరాజు

ఉరవ కొండ పట్టణంలో సోమవారం జరిగిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ర్యాలీలో పాల్గొన్న మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామానికి చెందిన, అర్జీలు రాస్తూ జీవనం సాగించే మీనుగ నాగరాజు (48) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...అంబేద్కర్ జయంతి వేడుకలు ఈ ఏడాది ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఉరవకొండలో ఘనంగా జరిగాయి. ఈక్రమంలో ఉదయం స్థానిక బళ్లారి బైపాస్ నుండి వందలాది మందితో క్లాక్ టవర్ కూడలిలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న మీనుగ నాగరాజు స్థానిక ప్రభుత్వాసుపత్రి సమీపానికి రాగానే గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో మిగిలిన వారు ఆయన్ను వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. మృతునికి భార్యలు, కుమార్తె ఉందని సమాచారం. మీనుగ నాగరాజు మృతితో ఆయన స్వగ్రామం పెద్దముష్టూరులో విషాదం అలుముకుంది. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, వి.సుంకరత్నమ్మ, పెద్దముష్టూరు బోస్, రామకృష్ణ తదితరులు ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టుకు చెందిన అంబులెన్స్‌లో స్వగ్రామం పెద్దముష్టూరుకు మీనుగ నాగరాజు మృతదేహాన్ని తరలించారు. సీఐ బి.మహానంది ఘటనపై ఆరా తీశారు. పెద్దముష్టూరు గ్రామానికి వెళ్లిన జేఏసీ నాయకులు నాగరాజు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.

## ఇంటర్ ఒకేషనల్ లో సత్తా చాటిన కస్తూరిబా విద్యార్థులు.

### ద్వితీయ ఇంటర్ నందు 100 ఉత్తీర్ణత

కొత్తచెరువు ఏప్రిల్ 14 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులు కస్తూరి బాలికల విద్యాలయం యందు 100 ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ప్రిన్సిపల్ జె. నా గ సుప్రజ తెలపారు ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 88 శాతం ఉత్తీర్ణత సాధించారు అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించారు ప్రథమ సంవత్సరం విద్యార్థులు టాపర్లు రజియా 487, ఏం.సాయి దుర్గ 481, డి శ్రీలేఖ 462, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు టాపర్స్. సి బృంద 937, ఎస్ అహల్య 931, ఎం. సరితా భాయ్ 912 మార్కులు సాధించారు కేజీబీవీ ప్రిన్సిపాల్ ,కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

గుంతకల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలూరు రోడ్డులోని కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లైన్ ఇన్స్పెక్టర్ రామదాసు, ఎస్‌సి, ఎస్‌టి యూనియన్ నాయకులు జి.సుధాకర్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన అపార అనుభవంతో రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని కొనియాడారు. స్వేచ్ఛా, సమానత్వాలు రాజ్యాంగం ప్రసాదించినవే అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలతో పాటు అందరి చేత సమానంగా కీర్తింపబడుతున్న మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్లు కెవెల్ రామాంజనేయులు, రామాంజనేయులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నరసింగప్ప

పెనుకొండ ఏప్రి ల్ 14 ప్రభాతవార్త



పెనుకొండడీఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న నరసింగప్ప

పెనుగొండ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్గా నరసింగప్ప సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిఎస్పీగా పనిచేసిన వై వెంకటేశ్వర్లు విజయవాడ పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో నర్సింగప్ప బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో గోరంట్ల గుంతకల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా, పెనుకొండలో సిఐగా పనిచేశారు. ఇటీవల తిరుపతిలో అప్పా ఎస్సీ ఎస్టీ సెల్ విభాగంలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు ఇతనికి ప్రాంతాలలో పనిచేసిన నేపథ్యంలో నిజాయితీగల ఆఫీసర్ గా పేరు ఉంది. పెనుగొండ సబ్ స్టేషన్ ప్రాంతంలో గతంలో ఈయనకు ఉన్న అనుభవారీత్యా డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు ప్రవేశించ గలరని విశ్వాసం సర్వత్ర ఉంది. పదవి బాధ్యతలు చేపట్టిన తదనంతరం పలువురురాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో దుస్తులు పంపిణీ

గుత్తి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం రాష్ట్ర ఎరుకుల సేవా సమితి అధ్యక్షురాలు మనోరమ ఆధ్వర్యంలో సిబ్బందికి ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటరీ సిబ్బంది 11 మందికి ఆమె ఉచితంగా దుస్తులను అందచేసి వారు చేస్తున్న సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప, డాక్టర్ రమ్యశ్రీ, పిసి భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కస్తూర్బా విద్యార్థులు..

### ఏపీసి డాక్టర్ పి దేవరాజు

### జిల్లాలో 15 కేజీబీవీలు 100 ఉత్తీర్ణత సాధించాయి

కొత్తాచెరువు.ఏప్రిల్14 ప్రభాత వార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ బోర్డు వెల్లడించిన 202425 విద్యా సంవత్సరం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ సత్య సాయి జిల్లా లో వుండే 30 కేజీబీవీ కళాశాలల విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 15 కేజీబీవీలు 100 ఉత్తీర్ణత సాధించాయని సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ పి దేవరాజ్ పేర్కొన్నారు శ్రీ వాటిలో మొదటి సంవత్సరం మొత్తం 877 మంది విద్యార్థినిలు పరీక్షా రాయగా 599 మంది ఉత్తీర్ణత సాధించారు అలాగే ద్వితీయ సంవత్సరం ఇంటర్ లో మొత్తం 641 మంది విద్యార్థినిలు పరీక్షా రాయగా 557 మంది విద్యార్థినిలు ఉతీర్ణత సాధించారు. ఈ కళాశాలలలో ఇంటర్ మొదటి సంవత్సరం లో 68శాతం, రెండవ సంవత్సరంలో 87 శాతం మంది విద్యార్థినిలు ఉతీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 100కు 100 శాతం ఉత్తీర్ణత సాదించిన కేజీబీవీలుఅమరాపురం,రొద్దం,రోళ్ల అలాగే ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 100కు 100శాతం ఉత్తీర్ణతసాదించిన కేజీబీవీలు అమరాపురం, బుక్కపట్నం,గోరంట్ల ,గుడిబండ ,లేపాక్షి ,నల్లచెరువు ,పుట్టపర్తి ,రామగిరి, రొద్దం, రోళ్ల,తాడిమర్రి,తలుపుల కలవు గ్రూప్ ల వారీగా అత్యధిక మార్క్స్ సాధించిన కళాశాలలు ఇంటర్ ప్రథమసంవత్సరం విద్యార్థులు బుక్కపట్నం కేజీబీవి ఒకేషనల్ విద్యార్థిని డి యమున 491 మార్కులు, గోరంట్ల కేజీబీవీ సీఈసీ గ్రూప్‌లో పిఏనివేదిత 477, రొద్దం కేజీబీవీ ఎంపీసీ గ్రూపు నందు జి యశస్విని 435 మార్కులు, రోళ్ళ బైపిసి గ్రూపులలో ఎన్ హేమలత 416 మార్కులు సాధించారు కేజీబీవీ ద్వితీయ సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు.. బుక్కపట్నం ఒకేషనల్ విద్యార్థిని ఎం సునీత 973 మార్కులు, గాండ్లపెంట కేజీబీవీ విద్యార్థిని ఎంఇసిలో బి మోనిక786 మార్కులు, గోరంట్ల కేజీబీవీ విద్యార్థిని సీఈసీ గ్రూప్ లో ఎస్ రమ్య జ్యోతి 916 మార్కులు,రొ ద్దం కేజీబీవీ ఎంపీసీ గ్రూప్ విద్యార్థినీ కె. పావని 928 మార్కులు, రొల్ల కేజీబీవీ బై పి సి గ్రూప్ విద్యార్థిని హెచ్ స్వప్న 954 మార్కులు ,తలుపుల కేజీబీవీ బై పి సి గ్రూప్ విద్యార్థి నీ పి విజయలక్ష్మి 954 మార్కులు సాధించారు జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ సత్య సాయి జిల్లాసమగ్ర శిక్ష ఏపీ సి డాక్టర్ పి దేవరాజ్ జిసిడిఓ సంపూర్ణ ఆయా కేజీబీవీల ప్రిన్సిపాల్స్ విద్యార్థినులను అభినందించారు.

## బాధితుని కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బాధితురాలికి నిత్యవసర సరుకులు అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

ధర్మవరం మండలంలోని ఓబుళ నాయునిపల్లి గ్రామంలో శనివారం రాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో నివాసితురాలు కొల్లి అనిత నివాసంలో తీవ్రమైన నష్టం సంభవించింది. ఈ ఘటనపై స్పందించిన ధర్మవరం నియోజవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే సంబంధిత అధికారులతో తెలియపరచి బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, సోమవారం డిప్యూటీ తహసిల్దార్ అనిత బాధిత కుటుంబాన్ని కలిసి ప్రభుత్వ పరంగా నిత్యవసర సరుకులను అందజేశారు. అదేవిధంగా, అనిత కుమార్తె ఇంజనీరింగ్ పూర్తి చేసిన సంగతి తెలుసుకున్న మంత్రి , ఆమెకు తగిన ఉద్యోగ అవకాశాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సంఘటనలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, ఆదరణ ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు ఘటనపై వెంటనే స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అందరికీ సమాన హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కు లు, న్యాయం కల్పించిన మహనీయుడు అంబే ద్కర్ అని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ బాలుర వసతి గృహంలో సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్డిఏ పిడి నరసయ్య ,ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ చిన్నతనంలోనే అంబేద్కర్ అంటరానితనం,కుల వివక్ష, సమాజంలో అసమానతలు గుర్తించిన ఆయన అంచలంచలుగా ఎదిగి రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర వహించాడన్నారు.రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలు సమాన హక్కుల ఫలాలు అనుభవిస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీనవర్గాల సమాన హక్కులు సమాన న్యాయం అందుకుంటున్నారన్నా రు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ చైతన్యవంతులు కావాలని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకుపోవాలన్నారు. అనంతరం వసతి గృహంలో అందరూ సహపంతి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేకరి గంగాధర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దాస్, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్నా, కమిషనర్ ప్రహ్లాద్, ప్రజాసంఘాల నాయకులు పైపల్లి గంగాధర్, నరసింహులు, ఓబులేసు,బండ్లపల్లి నరసింహులు కూటమి నాయకులు సామకోటి ఆదినారాయణ, రామాంజనేయులు, గంగాధర్ నాయుడు, సుభ చంద్ర, శ్రీనివాస్ నాయక్, సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా బిసి నేత గిరి జన్మదిన వేడుకల్లో ముస్లింలు

-మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి "గిరిధర్ గౌడ్" జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్న ముస్లింలు

గోరంట్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్ జన్మదిన వేడుకలను మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజంతుల్లా ఆధ్వర్యం లో మైనార్టీ నాయకు లు సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరికాలనీలో గల గిరిధర్‌గౌడ్ స్వగృహంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉస్మాన్‌ఖాన్, రఫిక్, మహబూబ్‌బాష, ఆరిఫ్, అతావుల్లా, సనావుల్లా, నిజామ్, త్యాగరాజు, మాజీ వార్డు మెంబర్ నిమ్మల కిష్ట, రామచంద్ర, మామిడికాయల హరిప్రసాద్, శ్రీనివాసులు, కర్ణ, సోమశేఖర్, నవీన్‌కుమార్, అంబే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విడపనకల్లు ఏప్రిల్ 14 ప్రభాత వార్త :




పూలమాలలు వేస్తున్న జై భీం యూత్ నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్క ర్ 134వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా అట్టహాసం గా జరిగాయి. మండల కేంద్రమైన బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జై భీం యూత్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరాని కులంలో జన్మించినప్పటికీ, అనేక అవమానాలు, కష్టాలను ఎదుర్కొంటూ స్వయంకృషితో ఎదిగారని కొనియాడారు. సాంఘికంగా, ఆర్థికంగా ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ, విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే స్థాయికి చేరుకున్నారని వారిని స్మరించుకున్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

బెలుగుప్ప, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో సోమవారం డా.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీలో పూలే అంబేద్కర్ విజ్ఞానకేంద్రాన్ని ఎస్ఐశివ, శ్రీనివాసవిద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అంబేద్కర్‌చిత్రపటానికి అధికారులు ఎస్సీ కాలనీ ప్రజలు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతనిజీవిత చరిత్ర గురించి ప్రతి పౌరుడు తెలుసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఇంటర్మీడియెట్‌లో అధిక మార్కులు వచ్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ విజ్ఞాన కేంద్రంలో గురుకులపాఠశాల, నవోదయ, ఏపిఆర్‌జెఎస్ శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం నలుగురైదు మంది విద్యార్థులు ఎంపికవుతున్నారని కమిటీ సభ్యులు చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జందార్ నరసింహులు, జనార్ధన్, లింగన్న, చిరంజీవి, రంజిత్‌కుమార్, రవికుమార్, బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు. అందులో భాగంగా తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు షర్మిల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. మండలపరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలువేసి నివాలులు అర్పించారు. అనంతరం నక్కపల్లిగ్రామంలో గ్రామ సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించి వచ్చిన వారికి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతి

**- బళ్లారి బైపాస్ నుండి భారీ ర్యాలీ, రక్తదాన శిబిరం**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ జేఏసీ సోమవారం ఉరవకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించింది. స్థానిక బళ్లారి బైపాస్ నుండి డప్పువాయిద్యాల నడుమ జై భీమ్ అంటూ నినదిస్తూ క్లాక్‌టవర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ జేఏసీ ఛైర్మెన్ సాకే భాస్కర్, కన్వీనర్ మధుప్రసాద్, సమన్వయకర్తలు మీనుగ భాస్కర్‌బాబు, పాల్తూరు ఆనంద్‌రాజు, మీనుగ గోపాల్, చాపిరి ఎర్రిస్వామి, మీనుగ జయప్రకాష్, సీనియర్ దళిత, గిరిజన నాయకులు కేశవనాయక్, గుండ్రాయప్ప, సరస్వతమ్మ, ఏ.సి.ఎర్రిస్వామి, జగదీష్, దుర్గాప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతి

**- విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి, పూజలు**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పట్టణంలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహించింది. స్థానిక క్లాక్‌టవర్ కూడలిలోగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ కలలుగన్న అసమానతలు, వివక్షతలేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా ముందుకెళదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, నాయకులు రాయంపల్లి ఎర్రిస్వారెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, ఎస్.తిప్పయ్య, ఏ.సి.ఎర్రిస్వామి, ఎం.బసవరాజు, కె.గోవిందు, సుద్దల వెంకటేశ్వర్లు, డి.శర్మస్, కురుబ ప్రకాష్, వడ్డే ఆంజినేయులు, మైనుద్దీన్, అంగదాల అంజి, కోలేగుండ్ల శేఖర్, జోగి భీమ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళదాం

**- 134వ జయంతి వేడుకల్లో ఏపీటీఎఫ్ నాయకుల పిలుపు**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళదామని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నాయకులు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతిను పురస్కరించుకొని సోమవారం వారు స్థానిక క్లాక్ టవర్ కూడలిలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ ముద్దుబిడ్డ, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లి సామాజిక అంతరాలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, జిల్లా కౌన్సిలర్లు ఎస్.కిషోర్, నాగేంద్ర, దాదా ఖలంధర్, పాలాక్షి, సూర్యప్రకాష్, రవి, ఆదినారాయణ, అశోక్‌కుమార్, భాస్కర్, పాండురంగ, రాజేష్, ఇమామ్, నాగిరెడ్డి, రాజ్‌కుమార్, మనోహ్, చింతా మనోహర్, పంపాపతి, చంద్రశేఖర్, రామాంజినేయులు, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలవల్ల అమ్మాయిల చదువు, భవిష్యత్తు నాశనమవుతాయి

**- రాకెట్లలో బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీపై అవగాహన**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ

బాల్య వివాహాల వల్ల అమ్మాయిల చదువు, భవిష్యత్తు నాశనమవుతాయని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సీహెచ్‌వో నాగరంగయ్య అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలోని కోత మీషన్ కొట్టాలలో ప్రజలకు బాల్యవివాహాలు టీనేజీ ప్రెగ్నెన్సీ వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీ వల్ల బరువు తక్కువగల పిల్లలు పుట్టడం, మృత శిశువులు జన్మించడం పుట్టాక మరణించడం లాంటివి సంభవిస్తాయన్నారు. గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు నిషేదించబడ్డాయని గర్భంలో ఉన్నది ఆడబిడ్డని తెలితే అనేకమంది భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది చట్టరిత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎస్ శేఖర్, ఏఎన్ఎం పద్మావతి, కుమారిబాయి, ముకుంధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక జడ్పిటిసి ప్రభావతమ్మతో కలిసి అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్ సేవలు మరువలేనివని ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరికి అంబేద్కర్ ఒక స్ఫూర్తిదాయకమని కొని ఆడారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన జై భీమ్ యువజన సంఘం

**-ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతి నిర్వహించి కేక్ కటింగ్**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో జై భీమ్ యువజన సంఘం ఘనంగా నిర్వహించింది. స్థానిక మాలవీధిలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ర్యాలీగా స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి, కార్యదర్శి ఎం.ఎం.రాజేష్, సహ కార్యదర్శి తేజ, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కోశాధికారి గంగోల రాజు, కార్యనిర్వాహక సభ్యులు సూర్యనారాయణ, మోహన్, సునీల్, బాలు, అజిత్, ప్రేమ్‌కుమార్, దిలీప్, సన్నీ, ఓబులేసు, కృష్ణ, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు, బాలింతలు, పిల్లలు నిత్యం పోషకాహారం తీసుకోవాలి

**-పోషణ పక్వాడ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


పోషణ పక్వాడ కార్యక్రమంలో కరపత్రాలు విడుదల చేస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి తదితరులు

గర్భవతులు, బాలింతలు, పిల్లలు ప్రతిరోజూ పోషకాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి సూచించారు. పట్టణంలోని 10, 11 వార్డుల్లో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమం జరుగగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగ పోషణ ట్రాకర్ లబ్దిదారులైన తల్లులకు వారి స్వీయ ఆరోగ్యస్థితి తెలుసుకోవడం, పిల్లల పెరుగుదల పురోగతి పర్యవేక్షణ గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తు ఉండి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతినెలా పోషణ ట్రాకర్ యాప్‌లో పిల్లల బరువులు నమోదుచేసి పిల్లల ఆరోగ్యం గురించి తల్లులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో ఎల్లమ్మ, సూపర్‌వైజర్లు విజయకుమారి, రబియా, తిరుపాల్‌బాయి. అంగన్‌వాడీ కార్యకర్తలు నూర్జహాన్, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో డాక్టర్ బి.ఎన్.శ్రీదేవి

## టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి

**-భారీ ర్యాలీ, విగ్రహానికి క్షీరాభిషేకం, పూజలు, కేక్ కటింగ్**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పట్టణంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. అంబేద్కర్ చిత్రపటంతో డప్పువాయిద్యాల నడుమ స్థానిక పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా క్లాక్ టవర్ కూడలిలోగల బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, కె.జె.కుళ్లాయప్ప, సి.నాగేశ్వరరావు, ప్యారం కేశవానంద, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి, వేల్పుల శ్రీనివాసులు, పి.రాజేష్, పెద్దముష్టూరు బోస్, రామకృష్ణ, ఎం.వరప్రసాద్, ఎం.రామాంజినేయులు, మీనుగ రవి, పి.నిరంజన్‌గౌడ్, దండా క్రిష్ణప్రసాద్, ఈడిగ వేణుగౌడ్, రాజు, శంకర సుదర్శన్, మీనుగ పెద్దన్న, ఓబులేసు, రాంపురం చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో ఘనంగా ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

**-ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలు విడుదల చేసిన వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


కరపత్రాలను విడుదల చేస్తున్న ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి

అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవలశాఖ ఆధ్వర్యంలో ఉరవకొండలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎ.భీమలింగయ్య అధ్యక్షత వహించగా ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి ముఖ్య అతిథిగా హాజరై దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా డాక్టర్ఎన్.వి.ఎస్.చౌదరి మాట్లాడుతూ విపత్తులు, అగ్నిప్రమాదాలసమయంలో అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించడంవల్ల ఆస్థి,ప్రాణనష్టాలు నివారించబడుతున్నాయని కొనియాడారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎ.భీమలింగయ్య మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే కార్యక్రమంలో ప్రజలకు విపత్తులు, అగ్నిప్రమాదాలపై స ంపూర్ణ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్


అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట వడ్డే అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, శ్రీనివాసరావు, బాలాజీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త గా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు రాజ్యాంగబద్ధంగా దేశ ప్రజలు సుఖ సంతోషాలతో నిలవడానికి కారణంగా నిలిచాయన్నారు. పేదరికంలో జన్మించి కొలంబియో, లండన్ వంటి దేశాలలో ఉన్న విశ్వవిద్యాలయాలలో విద్యను అభ్యసించి భారత దేశపు తొలి న్యాయ మంత్రిగా ఆయన మరువలేని సేవలను అందించారన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చిన్ననాటి నుంచి పోరాట బాటను పట్టారన్నారు. సమాజ స్థాపనకు తన రాజ్యాంగం మాత్రమే దిక్సూచిగా నిలవగలదని నమ్మిన ఆయన దేశ గమనానికి మంచి బాటలు వేశారన్నారన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

సోమవారం నుండి అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి ఈ మేరకు హిందూపురం అగ్నిమాపక కార్యాలయం నందు అగ్నిమాపక శాఖ అధికారులు, ప్రభుత్వ వైద్యుడు అఫ్తాబ్ లు అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబైలో ఓడరేవులో విక్టోరియా అభివృద్ధిలో జరిగిన అగ్నిప్రమాదంలో విద్య నిర్వహణలో ఉన్న అధికారుల సిబ్బంది 66 మంది మరణించగా చాలామంది గాయపడ్డారు ఈ సంఘటన గుర్తుగా ఆజ్ఞాపక వారోత్సవాలు ప్రతిఏడాది జరుపుకుంటున్నామని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా గృహాలు కర్మకారాలు గోదాములు గ్రామీణ ప్రాంతాల ప్రజలు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు విడుదల చేశారు

## గొల్లాపురంలో గ్రామ సభ

హిందూపురం టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త


గ్రామ సభలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి కెంచరాయుప్ప

హిందూపురం మండలం కొల్లాపురం పంచాయతీలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సర్పంచ్ దేవరాజు, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప సందర్భంగా పంచాయతీకార్యదర్శి సర్పంచ్లు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తల తోపాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఆదినారాయణ గంగాధరప్ప తిప్పేరుద్రప్ప రంగనాథ్ చంద్రశేఖర్ కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తి

హిందూపురం టౌన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త


అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బలరాం రెడ్డి

అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం రెడ్డి అన్నారు సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా పట్టణంలోని బెంగళూరు రోడ్డులో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు కరణం నగేష్ తదితరులు పాల్గొన్నారు. హిందూపురం పట్టణంలో సోమవారం పలుచోట్ల వివిధ పార్టీ నాయకులు అధికారులు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వజ్రకరూరులో పేద వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

**- ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు**

ఉరవకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త


పేద వృద్ధ మహిళలకు చీరల పంపిణీ చేస్తున్న దృశ్యం

వజ్రకరూరు మండల కేంద్రంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంవద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేద వృద్ధ మహిళలకు ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కోళ్ల ఏసన్న, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోలక బాలరామాంజినేయులు తదితరులు చీరలను పంపిణీ చేశారు. మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడిసి రవీంద్ర, విశ్రాంత ఎంపీహెచ్‌ఈవో పట్టా ఖాజాపీరా, సుభాస్ చంద్రబోస్, జాతీయ అవార్డు గ్రహిత మల్లికార్జున, సీపీఎం నాయకులు విరుపాక్షి, నాయకులు శ్యామ్‌ప్రసాద్, కె.పి.రాజు, వెంకటేష్‌నాయక్, కోళ్ల సుమన్, రాకెట్ల బాబు, శివకృష్ణ, శ్రీరాములు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన రైతు బిడ్డ

కనగానపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త


ఇంటర్ ఎంపీసీలో 984 మార్కులు సాధించిన బాలగొండ ప్రవల్లిక.

ఇటీవల ఇంటర్ ఫలితాల్లో మండలంలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన రైతు బాలగొండ మల్లికార్జున, రమణమ్మల కుమార్తె బాలగొండ ప్రవల్లిక ఎంపీసీ 984 మార్కులు సాధించింది. ఈమె చదువుతున్న అనంతపురం ఎస్ ఆర్ కాలేజీలో సెకండ్ స్థాయి మార్కులు సాధించింది. అత్యధిక మార్కులు రావడంతో ప్రవల్లిక తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కళ్యాణదుర్గం ఎస్ వి జి ఎం డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆటపాటలతో అలరిస్తూ నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు**


పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త

50 ఏళ్ల వయసులో 30 ఏళ్ల కిందటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ వి జి ఎం డిగ్రీ కళాశాలలో చదువుకున్న కళాశాలలో సోమవారం రోజున ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆసాంతం ఆకట్టుకుంది. కళ్యాణదుర్గం ఎస్ వి జిఎం డిగ్రీ కళాశాలలో 1993 96 మధ్య బిఏ , బీకాం చదివిన నాటి విద్యార్థులు ఆత్మీయ కలయిక పేరుతో ఒకచోట చేరి జ్ఞాపకాలను పంచుకున్నారు. నాటి గురువులను రప్పించి వారికి సన్మానం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. సెల్ ఫోన్ లేని యుగంలో పేద , మధ్యతరగతి కుటుంబాల నుంచి ఉన్నత చదువుల కోసం పట్టణానికి వచ్చి కృషి, పట్టుదలతో ఎదిగిన తామంతా దేవుడు ఆశీస్సులు, గురువుల దీవెనలతో ఓ స్థాయిలో స్థిరపడ్డామని గుర్తు చేసుకున్నారు. భావితరాలకు , కుటుంబ సభ్యులకు సలహాలు సూచనలు ఇచ్చే స్థాయికి చేరిన ఐదు పదుల వయస్సు వారంతా కేరింతలు కొట్టడం ఆత్మీయ కలయిక లో కొసమెరుపు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ పిల్లలు, కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారితో తో సఖ్యతగా మెలుగుతూ జీవితం ముందుకు సాగించాలని గురువుల సైతం నాటి శిష్యులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జి ఎం డిగ్రీ కళాశాల తాజా మాజీ ప్రిన్సిపల్ జయరామిరెడ్డి, నాటి అధ్యాపకులు సురేష్ కుమార్ (కామర్స్) చెంగలయ్య, ఎకనామిక్స్ సురేష్, రాధాకృష్ణ, చంద్రమోళి, పాల్గొనగా కార్యక్రమ నిర్వాహకులు కంబాల తిమ్మారెడ్డి, పాతిరెడ్డి, కరణం తిప్పేస్వామి,ఆది ఆంధ్రా తిప్పేస్వామి, గోవర్ధన్, రెడ్డి తిప్పేస్వామి, రాజేంద్ర, పెన్నప్ప, సత్యనారాయణ, గంగాధర్, రహమత్ బి, శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు. ఎం.ఈరప్ప రాజేంద్ర, పెన్నప్ప, సత్యనారాయణ, గంగాధర్, రహమత్ బి, శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా జయంతి వేడుకలు

అమరాపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త


ఎంపీపీ అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మాల సోదరులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు అమరాపురం ఎంపీపీ ఈరన్న మరియు సీనియర్ మాల మహానాడు నాయకులు బిజెపి కో కన్వీనర్ మందలపల్లి బసవరాజు, విరపసముద్రం నరసింహమూర్తి, పాండురంగమూర్తి, టెక్నికల్ అసిస్టెంట్ కాచికుంటవెంకటేష్, ఐకెపిమల్లికార్జున, జయరామప్ప, ఉదుగూరు రాజప్ప, తిప్పేస్వామి, మూర్తి, న్యాయవాది కృష్ణమూర్తి తదితరులు విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అదేవిధంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాల సోదరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించి సంతాపం తెలిపిన వాల్మీకి సంఘం అధ్యక్షులు


భౌతిక కాయంకు పూలమాల వేసి నివాళులర్పించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హీరేహాళ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మృతుడు వాల్మీకి సిద్దప్ప(85) భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాయదుర్గం పట్టణం సత్యనారాయణస్వామి దేవాలయం ఏరియాకు చెందిన మృతుడు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారని సోమవారం రాత్రి ఆకస్మిక మరణంచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణించిన సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమసేవా సమితి అధ్యక్షులు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాధి రవిచంద్ర, ప్రధాన సలహాదారుల తలారి రాజప్ప, ఉపగోశాధికారి పైతోట రఘు, సభ్యులు, మిత్రులతో కలిసి మృతుడు స్వగృహంకు చేరుకొని నివాళులర్పించి తన ప్రగాడ సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున దహన సంస్కారాల కోసం ఆయన భార్య లక్ష్మమ్మకు రూ.5,100 విరాళం అదజేశారు. ఆయన మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, మేస్త్రి మారెన్న, సత్తి, పైతోట ముత్తప్ప, లక్ష్మినారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు గొల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

